# గ్రామపంచాయతీ కార్యాలయము - సత్తుపల్లి

కమీషనర్, నగర పంచాయతీ, సత్తుపల్లి వారి ఉత్తర్వులు

తేది.... 03-04-2013

ఆర్.ఓ.సి. నెం. 924/2013
బి.ఎ. నెం 110 / 2013

శ్రీ......కందుల......దాస్ ప్రసాద్..........
......s/o......నర్సింహారావు......

విషయము :- ........ నూతన కట్టడపు నిర్మాణమునకు అనుమతి
సూచిక :- ........ దాస్ ప్రసాద్ ...s/o ........
ఇచ్చినది......30-03-2013.... తేదిగల అర్జీ.

**ఆర్డరు :**

1965 సం॥ర ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని సెక్షన్ 212, 213ల క్రింద స్థలము ఆమోదము, కట్టుబడి అనుమతి ..........................గారికి ఈ దిగువ శ్రీ / శ్రీమతి ......కందుల......దాస్ ప్రసాద్......s/o......నర్సింహారావు...... వివరించబడిన షరతులతో నెం. బిల్డింగ్ / మొదటి అంతస్థు కట్టుకొనుటకు / పునర్నిర్మాణము చేయుటకు ఉత్తర్వులు ఇవ్వడమైనది.

1. కట్టడము ఇందు వెంట జతపరచిన ప్లానులో వివరింపబడిన సెక్షనుల కొలతల ప్రకారము సహజమైన గట్టి నేల నుండి సరియైన పునాదితో కట్టవలెను.
2. ఇంటిలోని నేల బాగుగా గచ్చుచేసిగాని, నాపరాళ్ళు పరిచిగాని సమీపమునున్న పబ్లిక్ రోడ్ మీది మట్టమునకు 0.5 మీటర్ల ఎత్తు చేయవలెను.
3. 2 మీటర్ల ఎత్తుకు మించని ప్రహరి గోడ తప్ప కట్టడములోని ఏ భాగమైనను వీధి అంచునకు 1.5 మీటర్ల లోపుగాని లేక మీది అంచునకున్న బిల్డింగు లైనుకున్నూ మధ్య భాగంలోగాని కట్టరాదు. గేటు తలుపు వీధిలోనికి చొచ్చుకొని తిరిగి ఉండరాదు. ప్రతి బిల్డింగునకు వీధి మధ్యభాగమునుండి 6.5 మీటర్లకు తక్కువగాని దూరం ఉండవలెను.
4. నివేశము యొక్క మొత్తము విస్తీర్ణములో మూడవ వంతు కంటె తక్కువగాని స్థలము ఖాళీగా ఆకాశమునకు అగుపడునట్లు వదిలి పెట్టవలెను. కట్టడము వెనుక పట్టా సదరు కట్టబడునకు చెందిన జాగాలో ఒకవైపు నుండి దానికి ఎదురుగా వున్న రెండవ వైపునకు 3 మీటర్ల వెడల్పు ఖాళీగా ఉంచవలెను.
5. ఇంటి ఎత్తు అడుగు నేల నుండి దూలము క్రిందవరకు 2.5 మీ॥ పై ఎత్తుకు తక్కువగా ఉండకూడదు.
6. గోడలకు తేమ ఎక్కకుండా చేయుటకై ఇంటినేల మట్టముపై 1/2 అడుగు పైన అన్ని గోడలకు నాపరాళ్ళ వరుస అడ్డముగా గోడ వెడల్పున ఉండవలెను లేక సిమెంటు మలామా చేయించవలెను.
7. నివాసయోగ్యమగు ప్రతి గది యొక్క (వెలుపలి గాలి తగులునట్టి ద్వారము యొక్కయు కప్పు గవాక్షములు గాని) ఇతర కిటికీల యొక్కయు మొత్తం విస్తీర్ణము అడుగు నేల విస్తీర్ణములో 5వ వంతునకు తక్కువ ఉండరాదు.
8. నివాసయోగ్యమగు ప్రతి గదియొక్క లోపలి విస్తీర్ణము 9 చ॥మీ లకు తక్కువ ఉండరాదు.
9. వంట, స్నానము చేయు గదులలో సరియైన పొగ గొట్టములు ఏర్పాటు చేయవలెను.
10. దాబా ఇంటి యొక్క కప్పుతారసు ఇటుకలు సున్నముతో గోడుగా పెట్టి వాటిపైన రెండు వరుసలు సున్నముతో బిళ్ళ పెంకు బిగించుటవల్ల కాని లేక రీయన్‌ఫోర్స్‌డు కాంక్రీటు వల్లగాని లేక నిప్పంటని ఇతర సామానుతోగాని కట్టవలెను.

గమనిక : - మీరు మీ ఇంటి ఆవరణలో తప్పనిసరిగా ఇంకుడు గుంట నిర్మించవలెను.